సమకాలీన అంశాలపై
సంధించిన వక్రోక్తులు

# పొడుపులు

కప్పగంతు వెంకట రమణమూర్తి

# ముందుమాట

భాష ద్వారా భావం వ్యక్తీకరించటానికి వ్యాకరణాంశాలు ముఖ్య ప్రామాణికాలు. వర్ణములతో, పదములతో సరైన కూర్పు చేసిన వర్ణ, పద విన్యాసాలు సాహిత్య పరిశీలనాదృష్టి కలిగిన వారికే కాకుండా, సామాన్య భాషా పరిజ్ఞానం కలిగిన వారిని కూడా అలరిస్తాయి. వక్రోక్తి ప్రక్రియ ఈ కోవలోకి చెందినదే. భావ ప్రకటన వక్రోక్తి రూపంలో చెప్పటం వల్ల ప్రకటిస్తున్న అంశానికి జీవ లక్షణం కలిగింపజేయటమే కాక ప్రాణభూతమైనదిగా చేయవచ్చు. భావ ప్రకటనకు కావ్యమో, ప్రబంధమో, పద్యమో లేదా వచన ప్రక్రియనో కానవసరం లేదు. చిన్న పదములతో, వర్ణములలోని శబ్దములతో అనల్పమైన అర్ధాన్ని అందించవచ్చు.

వక్రార్ధం శబ్దోక్తిని కలిగి దానికి అలంకారం కూడా తోడైతే చెప్పే విషయాన్ని ప్రత్యక్ష పద్ధతిలో కాక పరోక్ష పద్ధతిలో ద్విగుణీకృత ప్రభావంతో చెప్పవచ్చు. అయితే చెప్పే విషయం కవితాత్మకంగా ఉండాలనేది వక్రోక్తి యొక్క సిద్ధాంతం. ఈ వక్రోక్తి ప్రక్రియను అనుసరిస్తూ సమకాలీనాంశాలపై తక్కువ నిడివి గల పదాలతో, తక్కువ పంక్తులతో రాసి ఈ పుస్తకం ద్వారా వెలువరిస్తున్నాను. ఈ పుస్తకంలోని అంశాలు సమాజంలో ఉన్నవే! ఇందులో చెప్పినవి ఎవరి కోసమని? ఎందుకోసమని? కాకుండా భావ ప్రకటన ఎంత వైవిధ్యంగా, విలక్షణంగా చెప్పబడిందో పాఠకులు ఆకళింపు చేసుకోవాలి. సమాజంలో ఒకింత మార్పు తేవాలనే ఉద్దేశ్యంతో నేను ఈ ప్రయోగాత్మక ప్రయత్నం చేశాను. మీ మీ అభిప్రాయాలను నిక్కచ్చిగా చెబుతారని ఆశిస్తూ....

**- కప్పగంతు వెంకట రమణమూర్తి**

నేనిప్పుడే

అగ్నిలో స్నానం చేసి వచ్చా ....

ఘనీభవించిన

మీ హృదయాలను

ద్రవింపజేయటానికి

నీకు ఇచ్చిన

రత్న ఖచిత ఖడ్గం

నా అక్షరాలపై సానపెట్టిందే!

ఆ ఖడ్గాన్ని

సామాన్య భారత ప్రజల

రక్షణ కోసం వినియోగించు.

సుధీర్ఘ మౌనం తరువాత

వచ్చేమాట

సౌమ్యంగా ఉంటుందేమో కాని

మస్తిష్క మథనం తరువాత

వచ్చేమాట

ఎప్పుడూ ఘాఢతనే కలిగి ఉంటుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Churakalu**

* * *